గ్రామసభల్లో లొల్లిలొల్లి

- రెండో రోజూ రసాభాసగా సమావేశాలు
- లిస్ట్ పేర్లు లేకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం
- ఎక్కడికక్కడ అధికారుల నిలదీత
- ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ మండిపాటు

జిల్లాలో బుధవారం చేపట్టిన గ్రామ, వార్డులు సభల్లో రెండోరోజు సైతం గందరగోళంగా జరిగాయి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాల కోసం ఎంపిక చేసిన జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. తామెందకు పథకాలకు అర్హులం కాదని ప్రశ్నించారు. ఈ సర్వే ఏ విధంగా చేశారని మండిపడ్డారు. దీంతో గ్రామసభలు రసాభాసగా మారాయి. జాబితాల్లో పేర్లు రానివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ అసహనం వ్యక్తం చేశారు.

మెట్‌పల్లి: ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

మెట్‌పల్లి, జనవరి22: మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో తమ పేర్లు చేర్చలేదని పలువురు ఉపాధిహామీ కూలీలు ఆందోళనకు దిగారు. రాఘవపేటలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చోటు ఎక్కడ? అంటూ నిలదీశారు. ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధి కోసం ఒక్కసారిగా ప్రజలు గర్జించేంత పనిచేశారు. గత ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏం చేశారు, మళ్లీ, మళ్లీ ఇలా ఎన్ని సార్లు దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. గత ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు రసీదులను చూపుతూ గ్రామ సభకు వచ్చిన అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికార పార్టీ నాయకులు గ్రామ సభలకు వెళ్లకుండా మొహం చాటేస్తున్నారు. గ్రామసభలకు వెళ్తే గతంలో ఇచ్చిన దరఖాస్తుల మాటేమిటి?, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని నిలదీస్తారనే భావన అధికార నేతలను కలవరపెడుతున్నట్లు తెలుస్తోంది.

పథకాల్లో అవకతవకలపై ఫిర్యాదు

మల్లాపూర్, జనవరి 22: నడికుడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఈ మేరకు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వీర్‌సింగ్ సమక్షంలో గ్రామానికి చెందిన ఎన్‌హెచ్‌ఆర్సీ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నారెడ్డి సమక్షంలో జీపీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. లేదంటే కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అలాగే రాఘవపేటలో ఏర్పాటు చేసిన జాబితాలో తమ పేర్లు ఎందకు లేవని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్ని సార్లు జిరాక్స్‌లు తీసుకువచ్చి ఇవ్వాలని ప్రశ్నించారు.

నడికుడలో ఫిర్యాదు చేస్తున్న ఎన్‌హెచ్‌ఆర్సీ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి

బీర్‌పూర్, కండ్లపల్లిలో నిరసనలు

సారంగాపూర్, జనవరి 22: బీర్‌పూర్, కండ్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక వివరాలను అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల జాబితాల్లో అనుర్హులనూ ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్

కోరుట్ల, జనవరి 22: ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డు సభలకు ఆమె హాజరై మాట్లాడారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేశ్ అసహనం వ్యక్తం చేశారు. అంక్షలు లేకుండా పేదలకు రేషన్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు.

మేడిపల్లి, జనవరి 22: పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాలో పేర్లు లేని వారు అందోళన చెందవద్దని అదనపు రెవెన్యూ కలెక్టర్ బీఎస్ లత సూచించారు. బుధవారం ఆమె కట్లకుంట నిర్వహించిన సభకు హాజరయ్యారు. అలాగే కట్లకుంట, గూండ్లపల్లి, మాచాపూర్, వల్లంపల్లి, కోండాపూర్, భీమారం మండలం గోవిందారం, దేశాయిపేట, మన్నెగూడెం గ్రామాల్లో సభలు నిర్వహించారు.

రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

మల్యాల, జనవరి 22: రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ప్రస్తుతానికి అర్హత ఉండి రేషన్ కార్డు ఎవరికైనా రాకపోతే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సూచించారు. సర్వాపూర్‌లో నిర్వహించిన సభకు ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. అలాగే బల్వంతాపూర్, రామన్నపేట, నూకపల్లి, మద్దుట్ల జీపీల్లో గ్రామసభలను నిర్వహించారు.

పెగడపల్లి, జనవరి22: లింగాపూర్, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నందగిరి, దేవికొండ, మద్దులపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించగా, జాబితాలో పేర్లు లేవని బాధితులు ఆందోళన చేశారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

జగిత్యాల అర్బన్, జనవరి 22: మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు పలువురు దరఖాస్తులు సమర్పించారు.

సారంగాపూర్, జనవరి 22: సారంగాపూర్ మండలంలోని భీంరెడ్డి గూడెం, లచ్చచక్కపేట, పోచంపేట, ధర్మనాయక్ తండా, పోతారం, బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లి, రేకులపల్లి, తాళ్లధర్మారం, బీర్‌పూర్, నర్సింహులపల్లి, గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. తర్వాత లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు.

మెట్‌పల్లి రూరల్, జనవరి 21: బండలింగాపూర్, పెద్దాపూర్, విట్టంపేట, మేడిపల్లి, ఏఎస్సార్ తండా, ఆత్మనగర్, ఆత్మకూర్, రాజేశ్వర్‌రావుపేట, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో సభ నిర్వహించారు. లబ్ధిదారుల పేర్లను గ్రామ సభల్లో పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు.

కథలాపూర్, జనవరి 22: ఊట్‌పల్లి, భూషణరావుపేట, కథలాపూర్, పోసానిపేట, పోతారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జాబితాలో పేర్లు రానివారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

కోరుట్ల రూరల్, జనవరి 22: మాదాపూర్, గుంలాపూర్‌లో డీఆర్డీఏ రఘువరన్, ధర్మారంలో ఎంపీవో కృపాకర్, జోగన్‌పల్లిలో ప్రత్యేకాధికారి జ్ఞానేశ్వర్, ఏవో నాగమణి గ్రామ సభలకు హాజరయ్యారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు.

రాయికల్, జనవరి 22: పట్టణంలోని 4, 5, 6వార్డులతో పాటు వడ్లలింగాపూర్, వీరాపూర్, ఇటిక్యాల, రాజనగరం, సింగర్రావుపేట్, కట్కాపూర్, అలియానాయక్ తండా, రామారావుపల్లె గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు.

మల్లాపూర్: రాఘవపేటలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

వసతులు లేక అవస్థలు

మారుతీనగర్, జనవరి 22: మెట్‌పల్లి పట్టణంలోని ఏడో వార్డు సభలో ప్రజలు కుర్చీలు లేక ఎండలో నిలబడ్డారు. 19వ వార్డులో దరఖాస్తులను నింపేందుకు గానూ సభకు సమీపంలో గల దుకాణాల గద్దెలను ఆశ్రయించి అవస్థలు పడ్డారు.

మారుతీనగర్: 7వ వార్డులోని సభలో కుర్చీలు, నిల్వ నీడలేక ఎండలో ప్రజలు


సమావేశంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్మెన్ దావ వసంత

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంత

జగిత్యాల రూరల్, జనవరి 22: బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు తమవంతు కృషి చేయాలి జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సూచించారు. బుధవారం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మళ్లి కేసీఆర్ సీఎం అయ్యేవరకూ అందరూ కష్టపడి పని చేయాలన్నారు. మీకు ఏసమస్య వచ్చినా నేను ఉన్నానని అందరికీ అండగా ఉంటానన్నారు. ఈ సమావేశంలో రూరల్ మండల అధ్యక్షుడు ఆనందరావు, నాయకులు కమలాకర్ రావు, గంగారెడ్డి, వేణు, శరత్, సృజన్, మురళి, ప్రభు, ప్రశాంత్, సిందు, ప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శ..

మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ సర్పంచ్ సుధాకర్ అనారోగ్యంతో బాధపడుతుండగా, పరామర్శించి, ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. నాయకులు ఆనందరావు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వాసికి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం


మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకుంటున్న రమేశ్

కోరుట్ల, జనవరి 22 : పట్టణానికి చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ అల్లె రమేశ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ గౌడ్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ పుష్కర అవార్డులను ప్రదానం చేశారు. 6500 మందికిపైగా శిష్యులకు ఉచిత శిక్షణ ఇచ్చినందుకు గాను అకాడమీ నిర్వాహకులు రమేశ్‌కు పురస్కారాన్ని అందజేశారు. అవార్డు గ్రహీతలను పలువురు కరాటే క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

కేంద్ర సహాయ మంత్రికి వినతి

వినతి పత్రం సమర్పిస్తున్న ఏలేటి మమతానర్సింహరెడ్డి

కొడిమ్యాల, జనవరి 22 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ ఏలేటి మమతానర్సింహరెడ్డి కేంద్రం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ ప్రాంతంలో సీసీ ఏర్పాటు చేయాలని ,అవుట్ గేట్ ముందు బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బీజేపీ మండలాధ్యక్షుడు బండ నర్సింహరెడ్డి, నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, ఏలేటి నర్సింహరెడ్డి, తదితరులున్నారు.

ఆలయ మాజీ చైర్మన్ మృతి

సారంగాపూర్, జనవరి 22 : బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేని ఆంజనేయులు(85) మాజీ ఉప సర్పంచ్, శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. 12 ఏండ్లుగా ఉప సర్పంచ్‌గా, 3 సంవత్సరాలు ఇన్‌చార్జి సర్పంచ్‌గా, బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ చైర్మన్‌గా పని చేసి, గ్రామానికి తనవంతు సేవలను అందించారు. ఆయన గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు.

వాటర్‌ప్లాంట్‌కు ఆర్థిక సాయం

రాయికల్, జనవరి 22 : మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పూర్వ విద్యార్థి పునుగోటి భరత్ రావు వారి తండ్రి భాస్కర్ రావు జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాల విద్యార్థుల కోసం రూ.32 వేలతో, మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు బుధవారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా పునుగోటీ భరత్ రావును ప్రధానోపాధ్యాయుడు తిరుక్కోవెల వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుర్రం మారుతి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, తల్లిదండ్రులు అభినందించారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఆంక్షలు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలి

- ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

మెట్‌పల్లి, జనవరి 22 : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుభరోసాను అమలు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఆంక్షలు, సర్వేలు లేకుండా ఎకరానికి రూ. 7,500 చొప్పున ఆరు నెలలకు ఒకసారి రైతుకు పెట్టుబడి అందించాలని, గతేడాది నుంచి ఎగ్గొట్టిన రైతు భరోసా డబ్బులను కూడా రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి గృహనిర్మాణ పథకం కింద లబ్ధిచేకూర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని ప్రతి ఒక్కరికీ, అదే విధంగా ఎకరం లోపు భూమి ఉన్న వారికి కూడా ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, తక్షణమే రుణమాఫీ కాని, రైతులను నిధులు విడుదల చేసి, ఆదుకోవాలని కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు దేవమల్లయ్య తదితరులు ఉన్నారు.

గ్రామ కార్యదర్శి సస్పెన్షన్

జగిత్యాల, జనవరి 22 : మండలంలోని మోరపల్లి గ్రామ ప్రజల ఫిర్యాదుపై మండల ప్రత్యేకాధికారి బోనగిరి నరేశ్ నివేదికకు స్పందించి, గ్రామ కార్యదర్శి రాజిరెడ్డిని సస్పెండ్ చేయగా, కారోబార్‌ను విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. మోరపల్లి గ్రామంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి రూ. 500 తీసుకున్నారని గ్రామస్తులు ఆరోపించగా, విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదిక అందించగా, గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేయగా, కారోబార్‌ను విధుల నుంచి తొలగంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

CHANGE OF NAME

★ Pogula Kavya Sri, D/o Balaraju (Old Name), H.No. 6-79/2A, Thangallapally village & mandal, Rajanna Sircilla Dist., my Name was changed to "Vaddepelli Jyothi, D/o. Balaraju (New Name)
NTK-337495

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అర్హులకే 'ఆత్మీయ భరోసా' అందిచండి

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధిహామీ కూలీలు

మల్లాపూర్, జనవరి 22: నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంను అందిచాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గ్రామంలో ఎలాంటి భూములు లేవని, కొన్నేండ్లుగా ఉపాధిహామీ పనులకు వెళ్లి జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మల్లాపూర్ గ్రామంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న పథకం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆరు గ్యారంటీలేవి?

పడుకొని నిరసన తెలుపుతున్న చెన్నదేవయ్య

కొడిమ్యాల, జనవరి 22 : కొడిమ్యాలలో నిర్వహించిన గ్రామ సభలో ఆరు గ్యారెంటీలపై గ్రామస్తులు ప్రశ్నించారు. అధికారులు పథకాలకు సంబంధించి అర్హుల పేర్లను చదువుతుండగా, లబ్ధిదారుల జాబితాలు సరిగ్గా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పుట్ల చెన్నదేవయ్య మూచారం అందించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంపై మండిపడ్డారు. చివరకు అధికారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాను చదవకుండానే వెళ్లిపోయారు. గ్రామానికి చెందిన చెన్న దేవయ్య ప్రజాపాలన దరఖాస్తును రెండు సార్లు అప్లయి చేసుకున్నా ఆన్‌లైన్‌లో తన పేరు కనిపించడం లేదని గ్రామ సభలో కిందపడుకొని నిరసన తెలిపారు.

'ప్రజాపాలన' దరఖాస్తులు ఎటుపాయే!

ఇబ్రహీంపట్నం, జనవరి 22 : ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తులు ఎటు పాయే.. మళ్లీ ఇప్పుడు గ్రామసభల పేరుతో దరఖాస్తులు ఎందుకు తీసుకుంటున్నారని, అంటూ బీజేపీ మండల అధ్యక్షుడు బాయ్ లింగారెడ్డి, వర్షకొండ గ్రామస్తులు తహసీల్దార్ ప్రసాద్‌ను నిలదీశారు. బుధవారం మండలంలోని వర్షకొండ, కేశాపూర్, యామాపూర్, మూలరాంపూర్ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షకొండలో బీజేపీ మండలాధ్యక్షుడు లింగారెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు గ్రామసభలో మాట్లాడుతూ, సుమారు ఆరు వేల జనాభా కలిగిన గ్రామానికి వందరేషన్ కార్డులు మంజూరు చేస్తే, మిగితావారి పరిస్థితి ఏంటన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు మూలకు పడ్డాయా?, ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి. ఆరు గ్యారెంటీలపై గ్రామాల్లోని ప్రజలు నీలదీస్తారనే ఉద్దేశంతోనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే గ్రామసభలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ప్రజాపాలన డాటా ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు.

వితంతు పింఛన్ అందించాలని సీఎంకు లేఖ

జగిత్యాల, జనవరి 22 : వితంతు పింఛ న్లు లబ్ధిదారులకు అందించాలని, 36వ వార్డు కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వితంతు పింఛన్లపై వివరాలు తెలుసుకొని, మార్గదర్శకాలు జారీ చేయాలన్నారు. వితంతు పింఛన్ నిరంతరం గా కొనిసాగిస్తూ ఆడబిడ్డలకు పెద్దదిక్కుగా ఉండాలని ప్రజల పక్షాన మనవి చేశారు.

మహిళా శక్తి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మహిళా శక్తి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు

జగిత్యాల రూరల్, జనవరి 22 : ప్రభుత్వం మహిళాశక్తి కార్యక్రమం దాకవరా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు మండలంలోని రెవెన్యూ అధికారులు గుర్తించిన ప్రభుత్వ స్థలాలను రెడికో ఏడీవో లక్ష్మీకాంతరావు బుధవారం పరిశీలించారు. మండలంలోని తిమ్మపూర్, పొలాస, నర్సింగాపూర్, అంతర్గాం, చల్‌గల్, తాటిపెల్లి గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. సెర్ప్ ఏపీడీ చరణ్‌దాస్, ఏడీ జవహర్‌లాల్ నాయక్, ఏపీఎం గంగాధర్, సర్వేయర్ నవీన్, సీసీలు గంగారం, రవీందర్, సమఖ్యా అధ్యక్షుడు సత్తవ్వ పాల్గొన్నారు.

తాతలు కుటుంబాలకు మార్గదర్శకులు

సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో తాతల దినోత్సవం

తాతలను సన్మానిస్తున నిర్వాహకులు

జగిత్యాల జనవరి 22 : తాతలు కుటుంబాలకు, సమాజానికి మార్గదర్శకులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తాతల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దాతలను జిల్లా సీనియర్ సిటీజెన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా మనుమలు సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ పొలండ్ దేశంలో ప్రారంభమైన తాతల దినోత్సవం ప్రస్తుతం దేశాల్లో కొనసాగుతోందని వివరించారు. సీనియర్ సిటీజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షుడు పీసీ హన్మంతా రెడ్డి, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, జీ రాజ్‌గోపాల్ చారి, కరుణ, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్, నారాయణ, దేవేందర్ రావు, కిషన్, కండ్లే గంగాధర్, దుబ్బేశం పాల్గొన్నారు.

అండగా ఉంటాం

కోరుట్ల, జనవరి 22: పట్టణానికి చెందిన మహేశ్ ఇండస్ట్రీ రైస్ మిల్ యజమాని బచ్చు మహేశ్ మృతి చెందగా, ఆయన కుటుంబసభ్యులను రాష్ట్ర రా రైస్ మిల్లు ల అసోసియోషన్ అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి బుధవారం పరామర్శించారు. మహేశ్ కుటుంబానికి అసోసియేషన్ తరపున అండగా నిలబడతామని తెలిపారు. ఇక్కడ రైస్ మిల్లర్లు గణపతి రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, రాంబాబు, వాసు, ఉదయ్ కుమార్, రాజు, ప్రవీణ్, శంకర్, నరేందర్, గంగారెడ్డి, వెంకట్ రావు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కొడిమ్యాల, జనవరి 22 : మండలంలోని నాచుపల్లి, పూడూర్ గ్రామాల్లో గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి పనులు ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభు త్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్లు సావనపల్లి రమేశ్, గడ్డం కవితాచంద్రమోహన్‌రెడ్డి, నాయకులు సీఈవోలు వోడ్నాల గంగాధర్, అనుమండ్ల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, నాయకులు ఏలేటి కమలాకర్‌రెడ్డి, అంబటి తిరుమలేశ్, మ్యాకల మల్లేశం, గోల్కొండ రాజు, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్‌గౌడ్, అనుమండ్ల అజయ్‌రెడ్డి, మండల నాయకులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- జైనలో ప్రజా పాలన గ్రామసభకు హాజరు

ధర్మపురి, జనవరి22: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భరోసానిచ్చారు. జైన గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మేడిపెల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామ సభలో వెల్లడించిన జాబితాలో పేరు లేకుంటే ఆందోళన చెందకుండా, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపార